సెంట్రల్ జైలులో వైద్యశిబిరం

రాజమహేంద్రవరం : సెంట్రల్ జైల్లో శనివారం వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు జైళ్లశాఖ డిఐజి ఎంఆర్.రవికిరణ్ తెలిపారు. జిఎస్ఎల్ వైద్య కళాశాల ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారన్నారు. 167 మంది జైలు సిబ్బంది, 76 మంది కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు చేశారన్నారు. ఈ సందర్భంగా డిఐజి మాట్లాడారు. ఖైదీలతో పాటుగా, ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులు ఈ వైద్యశిబిరానికి హాజరయ్యారన్నారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించారని తెలిపారు. వైద్యులు ఆనందరావు, తరుణ్, సోమనాథ్, సత్యేంద్ర, అరుణ్‌కుమార్, మార్కెటింగ్ జిఎం హిమశంకర్, చీఫ్ కో-ఆర్డినేటర్ పార్థసారథి తదితరులు వైద్యసేవలు అందించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జైల్ సూపరింటెండెంట్ రాజారావు, సెంట్రల్ జైల్ డిఎస్‌పి ఎం.రాజ్‌కుమార్, మహిళా జైల్ డిఎస్‌పి కె.వసంతకుమారి, డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ పి.కోమలి పాల్గొన్నారు.

లస్కర్ల వ్యవస్థ నిర్వీర్యం

- నిలిచిపోయిన నియామకాలు
- అవుట్ సోర్సింగ్ సిబ్బందితో కానిచ్చేస్తున్న సర్కారు
- 9 నెలలుగా అందని వేతనాలు

ప్రజాశక్తి - ధవళేశ్వరం

రైతులకు సాగునీరు అందించే ప్రధానమైన ప్రాజెక్టుల కాలువల పర్యవేక్షణకు ఇరిగేషన్ శాఖలో లస్కర్ల వ్యవస్థ కీలక పాత్ర. క్షేత్రస్థాయిలో కాలువలపై నిరంతరం వీరి పర్యవేక్షణ ఉంటుంది. కాలువల పూర్తి బాధ్యత వీరిపైనే ఉండేది. లాకుల వద్ద నీటి యాజమాన్యం చేయడానికి అవసరమైన లస్కర్ వ్యవస్థ ప్రస్తుతం నిర్వీర్యమైంది. గోదావరి డెల్టా పరిధిలో ఉభయ గోదావరి జిల్లాల్లో మూడు దశాబ్దాల క్రితం 3వేల మందికిపైగా లస్కర్లు ఉండేవారు. ప్రస్తుతం 300 మాత్రమే పర్మినెంట్ లస్కర్లు పనిచేస్తున్నారు. అమలాపురం ఇరిగేషన్ డివిజన్‌లో ఒకప్పుడు 185 మంది ఉండగా ప్రస్తుతం 50 మంది కూడా లేని పరిస్థితి. ఖాళీ అయిన లస్కర్ పోస్టుల భర్తీని నిలిపివేయడమే దీనికి కారణం. కొన్నాళ్ల క్రితం వరకూ కనీసం కారుణ్య నియామకాలైనా జరిగేవి. తరువాత వాటిని కూడా నిలిపివేశారు. ఎవరైనా లస్కర్ రిటైరైనా, మృతి చెందినా ఆ స్థానం ఖాళీగా ఉండిపోతోంది.

నీటి యాజమాన్యంలో లస్కర్లే కీలకం

కాలువలపై నీటి యాజమాన్యం చేయడంలో లస్కర్ల పాత్ర అత్యంత కీలకం. పంటబోదెలు, ఛానళ్లవారీగా ఉన్న ఆయకట్టుకు ఏ సమయంలో ఎంత నీరివ్వాలి? ఎంత నీరు పెంచాలి, తగ్గించాలనేది అధికారుల సూచనలకు అనుగుణంగా వీరే చూస్తారు. డెక్కన్ ఫైప్(డిపి)లు, ఛానల్ హెడ్ రెగ్యులేటర్లను ఎత్తడం, దించడం, లీకులు అరికట్టడం, లాకులవద్ద నీటిమట్టాలు పరిశీలించడం వంటి పనులనూ చేస్తారు. ప్రతి ప్రధాన లాకు వద్ద లాకు సూపరింటెండెంట్, నలుగురైదుగురు లస్కర్లు బాధ్యతలు నిర్వహించేవారు. నిరంతరం అందుబాటులో ఉండేలా వారికి లాకుల వద్దే క్వార్టర్లను నిర్మించారు. ప్రస్తుతం కొన్ని ప్రధాన లాకుల వద్ద ఒక్క లస్కర్‌కూడా కనిపించని పరిస్థితి నెలకొంది. పక్క లాకు పరిధిలో ఉన్న ఒకరు లేదా ఇద్దరు లస్కర్లను ఇన్‌ఛార్జిగా వేస్తున్నారు. ఐదారుగురు చేసే పని ఒకరు చేయాల్సి వస్తోంది. ఈ లోపాలవల్ల నీటి యాజమాన్య నిర్వహణ విఫలమవుతోంది. లస్కర్ల పర్యవేక్షణ లేకపోవడంతో కొన్ని చోట్ల లాకుల భద్రత కూడా ప్రమాదంలో పడింది. చాలాచోట్ల లాకులు శిథిలావస్థకు చేరుకున్నాయి. లస్కర్లు లేకపోవడంతో క్వార్టర్లనూ పట్టించుకునే వారే కరువయ్యారు. కొన్నిచోట్ల లస్కర్ల క్వార్టర్లు పూర్తిగా శిథిలావస్థకు చేరాగా, మరికొన్ని చోట్ల ఆక్రమణలకు గురయ్యాయి.

ఉద్యోగ భద్రత కల్పించాలని నిరసన తెలుపుతున్న అవుట్‌సోర్సింగ్ లస్కర్లు(ఫైల్)

తాత్కాలిక సిబ్బంది నియామకం

ఉభయగోదావరి జిల్లాలో 685 మందిని ఇరిగేషన్ శాఖ ప్రతిపాదనలు మేరకు ఆపరేషన్ మెయింటెనెన్స్ గ్రాంట్‌లో అవుట్‌సోర్సింగ్ విధానంలో 2010లో ప్రభుత్వం తాత్కాలిక లస్కర్లుగా నియమించింది. కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న వీరికి ప్రతినెలా రూ.10,500 వేతనంగా నిర్ణయించారు. ఏడాదిలో పది నెలల కాలానికి వీరిని తీసుకుంటున్నారు. రబీ, ఖరీఫ్ సీజన్లు, వరదల సమయాల్లోనే వీరిని నియమిస్తున్నారు.

9నెలలుగా అందని వేతనాలు

. తొమ్మిది నెలలుగా కాంట్రాక్ట్ లస్కర్లకు వేతనాలు అందలేదు. సుమారు రూ.7 కోట్లకు పైగా వేతన బకాయిలు ఉన్నాయి. ఇచ్చే కొద్దిపాటి వేతనం కూడా అందకపోవడంతో వారు నానా ఇబ్బందులు పడుతున్నారు. అప్పులు చేసి కుటుంబాలను పోషించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అధిక వడ్డీలకు అప్పులు చేసి రుణాల ఊబిలో కూరుకుపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో నరసాపురంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి సమస్యలపై వినతిపత్రం అందించారు. అయినా వారికి ఎలాంటి న్యాయం జరుగలేదు.

సిబ్బంది లేక పర్యవేక్షణ కొరవడటంతో ధవళేశ్వరంలో శిథిలమైన లాకులు(వృత్తంలో)

జిల్లాలో 14,223 గృహాలు పూర్తి

ప్రజాశక్తి - కొవ్వూరు

నవరత్నాలు పేదలకు ఇళ్ల పథకంలో జిల్లాలో ఇప్పటి వరకు 14,223 ఇళ్లు పూర్తి అయ్యాయని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత తెలిపారు. శనివారం కొవ్వూరు అర్బన్‌లోని జగనన్న లే అవుట్లను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా చీపురుపల్లి రమాదేవి, రాజు దంపతుల ఇంటి శంకుస్థాపన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 56,771 ఇళ్లు మంజూరు కాగా 53,949 ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. ప్రభుత్వం ఉచితంగా స్థలం ఇవ్వడమే కాకుండా ఇంటి నిర్మాణానికి అవసరమైన ఆర్థిక చేయూతతో పాటుగా ఇసుక, సిమెంట్, ఐరన్, నీటి వనరులు సమకూర్చుతున్నామన్నారు. ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిర్మాణాలు పూర్తి చేసిన ఇళ్లకు విద్యుత్ సరఫరా కూడా అందిస్తున్నామని తెలిపారు. లబ్ధిదారులకు అవసరమైతే అదనపు బ్యాంకు రుణాలు మంజూరుకు చర్యలు తీసుకోవాలని ఇప్పటికే అధికారులను, బ్యాంకర్లను ఆదేశించామని తెలిపారు.

కొవ్వూరు అర్బన్‌లో 2,830 మందికి ఇళ్లు మంజూరు కాగా ఇప్పటి వరకు 198 మంది మాత్రమే పూర్తి చేసుకున్నారన్నారు. మిగిలిన ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. లే అవుట్‌లో తాగునీటి సదుపాయం కల్పించాలని, పైపు లైన్లు లీక్ కాకుండా మరమ్మతులు చేయించాలని మున్సిపల్ కమిషనర్ బి.శ్రీకాంత్‌ను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం లబ్ధిదారు వేండ్ర సునీత ఇంటిని కలెక్టర్ పరిశీలించారు. ఇంటిని నిర్మించుకొని ఇంకా ఎందుకు రాలేదని ప్రశ్నించారు. నీటి వసతి లేని కారణంగా రావట్లేదని ఆమె కలెక్టర్‌కు తెలిపారు. దీనిపై కలెక్టర్ స్పందించారు. ప్రతి రోజూ ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేయాలని కమిషనర్‌ను ఆదేశించారు. ఇళ్లలోకి రావాలని, దీని కోసం అన్ని విధాలా అధికారుల సహకారం ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ భావన రత్నకుమారి, ఇన్‌ఛార్జి జిల్లా హౌసింగ్ అధికారి జి.పరశురామ్, ఆర్‌డిఒ ఎస్.మల్లిబాబు, ఎపిఇపిడిసిఎల్ ఇంజినీర్ పి.అప్పారావు, హౌసింగ్ డిఇ ఎం.శ్రీనివాసరావు, తహశీల్దార్ బి.నాగరాజునాయక్, కౌన్సిలర్లు, మున్సిపల్, పంచాయతీ, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించాలి

ప్రజాశక్తి - గోపాలపురం

ఇల్లు మంజూరైన ప్రతి ఒక్కరు త్వరితగతన నిర్మాణ పనులు చేపట్టాలని ఎంపిడిఒ ఆర్.శ్రీదేవి లబ్ధిదారులకు సూచించారు. శనివారం వెల్లచింతలగూడెంలో సర్పంచ్ గోళ్ల దండియా అధ్యక్షతన లబ్ధిదారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి హౌసింగ్ ఎఇ ఒ.శ్రీనివాస్‌తో కలిసి ఎంపిడిఒ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ మండలంలో జగనన్న లేఔట్లలో 1,281 మందికిగాను 1,149 ఇళ్ల నిర్మాణాలకు మంజూరు వచ్చిందన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా 869 ఇళ్లు మంజూరయ్యాయన్నారు. సొంత స్థలాలవారు 2,526 మంది చేసుకున్న దరఖాస్తులను రాష్ట్ర గహ నిర్మాణ సంస్థ కార్యాలయానికి పంపామన్నారు. జగనన్న లేఅవుట్ లబ్ధిదారులకు రూ.1.80 లక్షలను దశలవారీగా అందిస్తామన్నారు. వీటితోపాటు 20 టన్నులు ఇసుక ఉచితంగా అందిస్తున్నామన్నారు. 100 బస్తాలు సిమెంటు బస్తా రూ.270 అందించనున్నట్లు తెలిపారు. ఐరన్ 450 కేజీలు ఇస్తున్నామన్నారు.బ్యాంకు లింకేజ్, స్త్రీనిధి ద్వారా రూ.35వేల నుంచి రూ.లక్ష వరకూ పావలా వడ్డీకే రుణం అందించామన్నారు. ఉపాధి ద్వారా 90 రోజుల వరకు ఒక మనిషికి మస్తర్లు కూలి రూ.30వేలు ఇచ్చామన్నారు. మరుగుదొడ్లకు రూ.12వేలను అందిస్తామన్నారు. అనంతరం పెద్దాపురంలో ఇళ్ల నిర్మాణానికి సర్పంచ్ గోళ్ల దండియా భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ తానింకి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి సాంబమూర్తి, ఎంపిటిసి సభ్యులు లాజరు, హౌసింగ్ సిబ్బంది నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ శ్రీదేవి

నన్నయలో ఆర్ట్ ఎగ్జిబిషన్

రాజానగరం : ఆదికవి నన్నయ యూనివర్సిటీ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సెంట్రల్ లైబ్రరీలో ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు. దీనిని యూనివర్సిటీ ఓఎస్‌డి ఆచార్య ఎస్.టేకి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పట్టణానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు పిసి.ప్రసాద్ ఆర్ట్ గ్యాలరీ ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని 19, 20, 21 తేదీల్లో అమలాపురం పట్టణంలో నేషనల్ ఆర్ట్ క్యాంప్ నిర్వహించారన్నారు.ఈ క్యాంపులో దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన 20 మంది అత్యుత్తమ చిత్రకారులు పాల్గొని అందమైన చిత్రాలను చిత్రీకరించారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఆధ్యాపకులు పాల్గొన్నారు.

60 మందికి కంటి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - తాళ్లపూడి

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రాగోల పల్లిలో శనివారం నిర్వహించిన కంటివైద్య శిబిరంలో 60 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. నిడదవోలు శ్రీమతి రాజేశ్వరి రామకష్ణ కంటి ఆసుపత్రి సిబ్బంది ఈ వైద్యపరీక్షలు నిర్వహించారు. పదిమందికి ఆపరేషన్ అవసరమని గుర్తించారు. ఈ కార్యక్రమంలో రాగోల్లపల్లి సొసైటీ అధ్యక్షులు మద్దుకూరి దొరబాబు, లయన్స్ క్లబ్ సభ్యులు సిహెచ్.ప్రకాష్, డి.సూర్యప్రకాష్, ఎన్.సూరిబాబు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్మీదుర్గకు మూడు పతకాలు

ప్రజాశక్తి - పెరవలి

పశుసంవర్ధక శాఖ జిల్లా స్థాయిలో నిర్వహించిన క్రీడా పోటీల్లో పెరవలి మండలం కొత్తపల్లి అగ్రహారంలో పశువైద్య సహాయకురాలిగా పనిచేస్తున్న బాలం అనంతలక్ష్మీదుర్గ మూడు పతకాలను గెలుచుకున్నారు. ఈ నెల 26న జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో వీటిని కలెక్టర్ చేతులమీదుగా అందుకున్నారు. టెన్నికాయిట్ సింగిల్స్‌లో, షార్ట్ పుట్‌లో మొదటి బహుమతులు, త్రో బాల్‌లో రన్నర్‌గా నిలిచింది. ఈ సందర్భంగా ఆమెను పలువురు అభినందించారు. ఎంపిపి కె.సీతారంప్రసాద్, సర్పంచ్ బండారు వెంకటరమణ సాయిబాబా, వెటర్నరీ డాక్టర్ సల్మా, డాక్టర్ చరణ్, జెవిఒ విఆర్.సోమేశ్వరి, విఎల్ఒ శ్యామ్, పశు వైద్య సహాయకులు రాము, శేఖర్, భవాని, నరేంద్ర, లక్ష్మణ్, సంజయ్ తదితరులు అభినందించారు.

స్టాఫ్‌నర్స్ లక్ష్మీ ప్రదీపకు అభినందన

ప్రజాశక్తి - చాగల్లు

ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న స్టాఫ్‌నర్స్ మందపల్లి లక్ష్మీప్రదీపకు పలువురు అభినందనలు తెలిపారు. చాగల్లు వైద్యాధికారి డాక్టర్ తనూజ ఆధ్వర్యంలో ఆమెను సిబ్బంది సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, పెద్దలు, పిహెచ్ఎన్ ఎంజెవి.రత్నకుమారి, ఎంపిహెచ్ఎస్ డివి.రమణ, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

నత్త నడకన ఆసుపత్రి నిర్మాణం

ప్రజాశక్తి-గోకవరం

గోకవరం ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. గోకవరంలో 50 పడకల ఆసుపత్రి నిర్మాణం నిమిత్తం రెండేళ్ల క్రితం రూ.1.50 కోట్లతో ఆసుపత్రి భవన నిర్మాణానికి జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు శంకుస్థాపన చేశారు. కాని పనులు ఇంకా సాగుతూనే ఉన్నాయి. ఈ ఏడాది జనవరి నాటికి బిల్డింగ్ మొదటి అంతస్తును పూర్తి చేయాల్సి ఉంది. కాని ఇంక పనులు పునాది దశలోనే ఉన్నాయి. ఆసుపత్రి నిర్మాణంపై స్థానికులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ డాక్టర్ కె.మాధవిలత గోకవరం వచ్చి ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. కాంట్రాక్టరు ఆసుపత్రి ఇంజనీరింగ్ సిబ్బందిని పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. జనవరి నెలాఖరు నాటికి ఆసుపత్రి మొదటి అంతస్తు స్లాబ్ వేసి అప్పగిస్తామని ఆ సమయంలో కాంట్రక్టర్ కలెక్టర్‌కు తెలిపారు. నెలాఖరు సమీపించినా నేటికీ నిర్మాణం పునాదుల్లోనే ఉంది. దీనిపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. అసలు ఆసుపత్రి నిర్మాణం పూర్తవుతుందా? లేదా? అనే అనుమానాన్ని స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. ఈ ఆసుపత్రి నిర్మాణం జరిగితే మండల కేంద్రమైన గోకవరంతో పాటు చుట్టుపక్కల గ్రామాలు, ఏజెన్సీకి సంబంధించి దేవీపట్నం, రంపచోడవరం, గంగవరం మండలాలకు చెందిన గిరిజనులకు వైద్యసేవలు అందుబాటులోకి వస్తాయి. స్థానిక ప్రజాప్రతినిధులు పట్టనట్టు వ్యవహరించడం వలేల ఆసుపత్రి పనులు నత్తనడకన సాగుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి పనులు త్వరితగతిన సాగేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

పునాది దశలోనే ఉన్న ఆసుపత్రి భవన నిర్మాణ పనులు

ఎంపిడిఒ శ్రీనివాస్‌కు సత్కారం

ప్రజాశక్తి - ఉంగ్రాజవరం

ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న ఎంపిడిఒ ఎ.శ్రీనివాస్‌ను వడ్లూరు సర్పంచ్ ఆర్.తేజశ్రీ శనివారం ఘనంగా సత్కరించారు. హౌసింగ్ డేను పురస్కరించుకుని వడ్లూరు హౌసింగ్ లేఔట్‌లో లబ్ధిదారులతో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమానికి ఎంపిడిఒ హాజరయ్యారు. లబ్ధిదారుల సమక్షంలో సర్పంచ్ ఆయన్ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘుమండ శ్రీనివాస్, కటారి సిద్ధార్థరాజు, పంచాయతీ కార్యదర్శి ఎస్.భూపతి, హౌసింగ్ ఎఇ ఎం.విక్టర్‌బాబు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా మార్ట్ ఏర్పాటుపై సమీక్ష

ప్రజాశక్తి - ఉంగ్రాజవరం

చేయూత డిపిఎం రాజబాబు ఆధ్వర్యంలో శనివారం తూర్పుగోదావరి జిల్లా డిఆర్‌డిఎ పీడీ ఎస్.సుభాషిణి ఉంగ్రాజవరం మండల సమాఖ్యలోని గ్రామ సహాయకులు, మహిళా సమాఖ్యలోని చేయూత మహిళా మార్ట్, పాడి గేదెలకు సంబంధించి లైవ్ స్టాక్, హౌసింగ్ రుణ మంజూరుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. చేయూత మహిళా మార్ట్ నిర్వహించేందుకు విధి విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బూరుగుపల్లి సుబ్బారావు, ఎంపిడిఒ ఎ.శ్రీనివాస్, హౌసింగ్ ఎఇ ఎం.విక్టర్‌బాబు, ఎంపిఎంలు, సిసి సిబ్బంది పాల్గొన్నారు.

గృహ నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి- గోకవరం

మండలంలోని కొత్తపల్లిలో జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణ పనులను డి ఎల్‌డిఒ, గోకవరం మండలం ప్రత్యేక అధికారి పి.వీణాదేవి ఎంపిడిఒ కెవిఎస్‌ఎస్‌ఎస్.మూర్తితో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్తపల్లి జగనన్న కాలనీలో నిర్మాణ పనులు 10 శాతం మాత్రమే పూర్తయ్యాయన్నారు. ఈ లేఅవుట్‌లో 335 మంది లబ్ధిదారులకు పట్టాలు ఇచ్చామని, వీటిలో 18 గహాలు పూర్తయ్యాయని తెలిపారు. లెంటల్ లెవెల్‌లో 15, బేస్‌మెంట్ లెవెల్‌లో 30 గహాలు ఉన్నాయన్నారు. 272 మంది ఇంకా పనులు ప్రారంభించలేదన్నారు. ఈ పనులు చేపట్టేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జగనన్న కాలనీలో నివాసం ఉంటున్న లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కె.కాటమస్వామి, ఇఒపిఆర్‌డి ఎం.రాజేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి చిన్నకుమార్‌రెడ్డి, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు విఆర్ఒ వెంకటరమణ వైసిపి నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఘనంగా గంగాలమ్మ జాతర

ఉంగ్రాజవరం : ఉంగ్రాజవరం రజకపేటలో గంగాలమ్మ జాతర శనివారం ఘనంగా జిరగింది. గంగాలమ్మను గ్రామంలో ఊరేగించారు. మహిళలు అమ్మవారికి బియ్యం, పండ్లు సమర్పించుకున్నారు. శనివారం రథసప్తమిని పురస్కరించుకుని వేలివెన్నులో సూర్య భగవానుని విగ్రహాన్ని మహిళలు పల్లకిలో మోసి ఊరేగించారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు కాకి లక్ష్మణరావు, ఉపాధ్యక్షులు దువ్వ సత్యనారాయణ, కార్యదర్శి టేకి వెంకటేశులు, ఊబలంక ఈశ్వరరావు, పొన్నాడ మంగారావు, టేకి మీరా సాహెబ్, గోటేటి అమ్మోరియ్య, ఎం.సత్యనారాయణ పాల్గొన్నారు.

పశ్చిమగోనగూడెంలో తాగునీటి కష్టాలు

కోరుకొండ : మండలంలోని పశ్చిమ గోనగూడెంలో తాగునీటి కష్టాలు నెలకొన్నాయి. పదిరోజులుగా తాగునీరు లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో ఉన్న చేతిపంపు నీరు తాగేందుకు పనికిరాదని స్థానికులు చెబుతున్నారు. కొన్ని చేతిపంపుల్లో నీరు దుర్వాసన వస్తోందని తెలిపారు. పది రోజులుగా నీటి సరఫరా లేక ఇబ్బందులు పడుతున్నా ఎవరూ పట్టించుకోవట్లేదని వాపోయారు. దీనిపై గ్రామకార్యదర్శి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గ్రామంలో నీటిసరఫరాకు 1.40లక్షల లీటర్ల సామర్థ్యం గల ఓవర్ హెడ్ ట్యాంకు ఉందన్నారు. దీనికి నీటిని సరఫరా చేసే బోరులో నీరు అడుగంటిందన్నారు. ఫలితంగా నీటి సరఫరా నిలిచిపోయిందని తెలిపారు. ఈ బోరు శ్రీరంగపట్నం గ్రామానికి చెందిన రైతు స్థలంలో ఉందన్నారు. కొత్తగా బోరు వేసేందుకు రైతు అనుమతి కోసం ప్రయత్నిస్తున్నామని తెలిపారు. సత్యసాయి ట్యాంకుల ద్వారా సరపరా అవుతున్న నీరు మరమ్మతుల కారణంగా నిలిచిపోయిందన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా గ్రామంలో నిర్మిస్తున్న 60 వేల లీటర్ల సామర్థ్యం గల ట్యాంకు నిర్మాణం దాదాపు పూర్తికావొచ్చిందని తెలిపారు. దీన్ని ప్రారంభిస్తే నీటికష్టాలు కొంతవరకు తీరుతాయని పేర్కొన్నారు. పది రోజులుగా గ్రామస్తులు నీటికోసం ఇబ్బందులు పడుతున్నప్పటికీ పట్టించుకునేవారేలేరని, గ్రామంలో నిర్మించిన కొత్త ట్యాంకును వెంటనే ప్రారంభించి నీటికష్టాలను తొలగించాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు రాజు

చాగల్లు : చాగల్లు మండలం మార్కొండపాడు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పదోతరగతి విద్యార్థి యు.రాజు జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యాడని హెచ్‌ఎం టి.శ్రీనివాసరావు తెలిపారు. ఈనెల 26 వరకు కర్నూలులో జరిగిన రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో రాజు అత్యంత ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి ఛాంపియన్‌షిప్‌నకు ఎంపికయ్యాడని హెచ్‌ఎం తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారుడు రాజును వ్యాయామ ఉపాధ్యాయులు వై.రమేష్‌నాయుడుని గ్రామపెద్దలు, పాఠశాల, పిఎంసి సిబ్బంది అభినందించారు

ఇన్‌ఛార్జి తహశీల్దార్‌గా నిరంజన్

చాగల్లు : చాగల్లు ఇన్‌ఛార్జి తహశీల్దార్‌గా కూరల నిరంజన్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు తహశీల్దార్‌గా పనిచేసిన ఎం.శ్రీనివాసరావు డిప్యూటీ కలెక్టర్‌గా ఉద్యోగోన్నతి పొందారు. దీంతో ఆయన అల్లూరి సీతారామరాజు జిల్లా విఆర్.పురానికి బదిలీ అయ్యారు.ఇప్పటివరకు డిప్యూటీ తహశీల్దార్‌గా ఉన్న నిరంజన్ ఇన్‌ఛార్జి తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు.

ఆదివారమూ విద్యుత్ బిల్లుల కౌంటర్లు

రాజమహేంద్రవరం సిటీ : జిల్లాలోని విద్యుత్, రెవెన్యూ కార్యాలయాల్లో విద్యుత్ బిల్లులు చెల్లించేందుకు కౌంటర్లు ఆదివారం కూడా పనిచేస్తాయని ఎపిఇపిడిసిఎల్ ఎస్ఇ టివిఎస్ఎన్.మూర్తి తెలిపారు. విద్యుత్, రెవెన్యూ కార్యాలయాలతో పాటు, ఎపిఇపిడిసిఎల్ సెక్షన్ ఆఫీస్ కలెక్షన్ కౌంటర్లు, ఎటిపి సెంటర్లలోనూ బిల్లులను ఆదివారం చెల్లించే అవకాశం ఉందన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కల్వర్టు పరిశీలన

బిక్కవోలు : తొస్సిపూడి పరిధిలో సోమేశ్వరం - రాజానగరం రోడ్డులో నిర్మాణం జరుగుతున్న కల్వర్టు ప్రాంతాన్ని మాజీ ఎంఎల్ఎ నల్లమిల్లి రామకృష్ణారెడి శనివారం పరిశీలించారు. కల్వర్ట్ నిర్మాణం కారణంగా రహదారిని మూసివేశారు. దీంతో వాహనదారులు నానా ఇబ్బందులు పడుతున్నారు. పక్కనే ఉన్న డ్రెయినేజీని సైతం మూసివేయడంతో మురుగునీరు ఇళ్ల ముందుకు చేరుతుంది. ఈ నేపథ్యంలో ఆయన ఈ ప్రాంతాన్ని పరిశీలించారు. దీనిపై స్పందించి ఆర్ అండ్ బి జిల్లా అధికారితో ఫోన్‌లో మాట్లాడారు. ఆర్ అండ్‌బి ఎఇకి వెంటనే సమస్యను తెలిపి పరిష్కరించాలని కోరారు. ఆయన వెంట తెలుగు రైతు జిల్లా కార్యదర్శి సుబ్బారెడ్డి, వార్డ్ మెంబర్ గోవిందరెడ్డి, నాయకులు శ్రీనివాసరెడ్డి, అప్పారావు ఉన్నారు.

మాదకద్రవ్యాల నిరోధంపై అవగాహన

కడియం : మండలంలోని దుళ్ల జడ్‌పి హైస్కూల్లో విద్యార్థులు, తల్లిదండ్రులకు మాదకద్రవ్యాల నిరోధంపై కడియం సిఐ తిలక్ ఆధ్వర్యంలో శనివారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాల మత్తులో జీవితాలు పాడు చేసుకోవద్దపాకపనేజ డ్రగ్స్ వాడినా, రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పిల్లలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అమీనాబేగం, హెచ్‌సి నారాయణ, హెచ్ఎం కె.సుధ పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



సైనిక్, నవోదయకు ఎస్‌విఎస్ బాటలు

ఉత్తమ ఫలితాలతో రాణిస్తున్న కోచింగ్ సెంటర్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

డాక్టర్ బి.రమేష్

సైనిక్, జవహర్ నవోదయ, మిలిటరీ స్కూల్స్, ఆర్ఐఎంసి(రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కాలేజ్) డెహ్రాడూన్‌లో ప్రవేశాలకు శిక్షణ ఇస్తున్న ఏకైక సంస్థగా పేరొందింది ఎస్‌విఎస్ కోచింగ్ సెంటర్. శిక్షణ ఇవ్వడమే కాకుండా మెరుగైన ఫలితాలను సాధిస్తూ తన మార్కును చూపుతోంది.

సెంటర్ డైరెక్టర్ డాక్టర్ బి.రమేష్ సాధారణ రైతు కుటుంబంలో పుట్టారు. ప్రాథమిక విద్య అంతా ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివారు. విశాఖలో ఎంబిఎ పూర్తి చేశారు. ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయంలో ఎంఎ(ఇంగ్లిష్), రాజమహేంద్రవరంలోని జిఎస్‌కెఎం లా కళాశాలలో ఎల్ఎల్‌బి పూర్తి చేశారు. చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్(ఎన్‌జిఒ)లో విశేష సేవలందించారు. దీనికి గాను 2021లో సెయింట్ పాల్స్ థియోలాజికల్ యూనివర్సిటీ బెంగళూర్ వారు గౌరవ డాక్టరేట్‌ను ఆయనకు ప్రదానం చేసింది. 2014లో రైల్వే ఉద్యోగానికి ఎంపికయ్యారు. టీచింగ్‌పై మక్కువతో ఆయన ఉద్యోగాన్ని వదిలి 2015 అక్టోబర్ 23న ఎస్‌విఎస్ కోచింగ్ సెంటర్‌ను ప్రారంభించారు.

ప్రారంభించిన మొదటి సంవత్సరం నుంచే ఫలితాల్లో తన మార్కును చూపించారు. అంచెలు అంచెలుగా ఎదుగుతూ దేశంలోనే పేరెన్నిక గన్న ఆర్ఐఎంసి డెహ్రాడూన్‌లో ఇద్దరు విద్యార్థులు, సిమ్లా మిలిటరీ స్కూల్లో ఒకరు, దక్షిణాది రాష్ట్రాల్లో గల సైనిక్ స్కూళ్లలో అనేక మంది ఎస్‌విఎస్ విద్యార్థులు సీట్లు సంపాదించారు. 2018-19లో 263/300 మార్కులతో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో టాప్ స్కోర్‌ను ఎస్‌విఎస్ విద్యార్థి సాధించాడు. విద్యార్థి దశలోనే నవోదయ, సైనిక్ స్కూల్స్‌పై విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, పరీక్షా విధానాన్ని తెలియజేసి విజయానికి దారి చూపుతున్నారు.

ఎస్‌విఎస్ విజయాలు

2021-22లో 10 సైనిక్ సీట్లు కైవసం
2021-22లో ఆర్ఐఎంసి సీటు కైవసం
నవోదయ విద్యాలయంకు 38 మందికి 17 మంది ఎంపిక

ప్రత్యేకతలు

విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు
అనుభవజ్ఞులైన అధ్యాపకులతో విద్యా బోధన
గైడెన్స్, కౌన్సెలింగ్ బై సైనిక్, నవోదయ స్టూడెంట్స్, టీచర్స్
డెయిలీ, వీక్లీ టెస్ట్స్ నిర్వహణ
ఎలాంటి అదనపు ఫీజు లేకుండా స్టడీమెటీరియల్ అందజేత
పేద విద్యార్థులకు ఫీజులో మినహాయింపు

ఎస్‌విఎస్‌తో ఉజ్వల భవిష్యత్తు

మా అబ్బాయి సైనిక్ స్కూల్‌లో చేరాలని ఆశ. దీంతో 4వ తరగతి నుంచే ఎస్‌విఎస్‌లో కోచింగ్ నిమిత్తం చేర్పించాం. రెండేళ్ల శ్రమ, కోచింగ్, ఎస్‌విఎస్ డైరెక్టర్ రమేష్ సర్ మోటివేషన్‌తో మా కుమారుడు పుట్ట వెంకటఅవినాష్ 300లకు 239 మార్కులను సాధించి తమిళనాడులోని వికాస సైనిక్ స్కూల్లో సీటు సాధించాడు. మా అబ్బాయి భవిష్యత్తులో ఐఎఎస్ అవుతాడని నమ్మకం ఉంది.

- పుట్టా సతీష్‌బాబు, అవినాష్ తండ్రి

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

జాతీయ రహదారి 216 లోని తాళ్లరేవు బైపాస్ రహదారిలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. కోరంగి పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఉందురు గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు బైక్ పై యానాం వైపు తిరిగి వెళుతుండగా స్థానిక సుబ్బారాయుని దిమ్మ వద్ద ఎదురుగా వస్తున్న కారును ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో రజనీకాంత్ తో పాటు మరో యువకునికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు హుటాహుటిన 108 లో కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వీరితోపాటు విశాఖపట్నం కంచరపాలెం నుంచి అమలాపురం కారులో వెళుతున్న సూరిశెట్టి కిరణ్ కుమార్ మరొక వ్యక్తి స్వల్ప గాయాలతో బయటపడ్డారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తి మృతిపై కేసు నమోదు

ప్రజాశక్తి-గండేపల్లి

గండేపల్లిలో పొలానికి పిచికారీ చేసే పురుగుల మందు వాసన కారణంగా అపస్మార స్థితిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేశారు. శనివారం పోలీసులు తెలిపిన వివరాలివి.. గండేపల్లి గ్రామానికి చెందిన బదిరెడ్డి శివ గణేష్ ఉదయం మురారి గ్రామ శివారుని పొలానికి మందు కొడుతూ ఫిట్స్ వచ్చి, పురుగు మందు పీల్చడం వలన అపస్మారక స్థితిలో ఉన్నాడు. అతనిని వైద్యం నిమిత్తం అతని కుటుంబ సభ్యులు రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తీసుకుని వెళ్లారు. శుక్రవారం బదిరెడ్డి శివ గణేష్ చనిపోయినట్లు అతని భార్య ఇచ్చిన ఫిర్యాదు పై గండేపల్లి హెడ్ కానిస్టేబుల్ జిఎస్ఎన్.మూర్తి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

గడ్డి మందు తాగిన యువకుని మృతి

ప్రజాశక్తి-గండేపల్లి

చికిత్స పొందుతూ గడ్డి మందు తాగిన యువకుడు మృతి చెందిన ఘటన గండేపల్లి మండలం నీలాద్రిరావు పేటలో చోటు చేసుకుంది. పోలీసులు వివరాల మేరకు గండేపల్లి మండలం నీలాద్రిరావు పేటకు చెందిన కారుకొండ విజయ్ గురువారం రాత్రి నీలాద్రిరావు పేట గ్రామ శివారు పోలవరం కాలువ గట్టువద్ద పనివత్తిడితో చనిపోవాలని గడ్డి మందు తాగాడు. అనంతరం ఇంటికి వచ్చి విషయం తన తల్లిదండ్రులకు చెప్పగా అతని తల్లిదండ్రులు అతని వైద్య నిమిత్తం కాకినాడ జనరల్ ఆస్పత్రికి తీసుకుని వెళ్లి చేర్పించారు. చికిత్స పొందుతూ కారుకొండ విజయ్ శనివారం చనిపోయాడు. మృతుని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు పై గండేపల్లి ఎస్ఐ వై.గణేష్ కుమార్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

గాయపడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి -దేవరపల్లి

ఇటీవల గౌరీపట్నం వద్ద కారు ఢీ కొట్టిన ఘటనలో గాయపడిన కల్లారికి చెందిన మీసాల భాస్కరరావు(54) చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో శుక్రవారం మృతి చెందాడని ఎస్ఐ శ్రీహరిరావు తెలిపారు. భాస్కరరావు వేళ్ళపురంలో నివాసం ఉంటున్నారు. రాజమహేంద్రవరం వెళ్లి తిరిగి వస్తుండగా గౌరీపట్నం వద్ద కారు ఢీ కొట్టింది. అప్పటి నుంచి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పరిస్థితి విషమించడంతో చనిపోయాడు. ఆయన భార్య మరియమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

చోరీ కేసులో పాతనేరస్తుడు అరెస్టు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

చోరీ కేసులో పాతనేరస్తుడు తణుకుకు చెందిన సిర్రావు నాగముకరేశ్వర్రావు అరెస్టు చేశామని ఉండ్రాజవరం ఎస్ఐ కె.రామారావు తెలిపారు. గత నెలలో రెండు ల్యాప్‌టాప్‌లు, రెండు సెల్ ఫోన్లు చోరీ కేసులు నిందితునిపై ఉన్నాయన్నారు. అతని నుంచి రూ.1.20 లక్షల విలువైన రెండు ల్యాప్‌టాప్‌లు, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నిందితుని తణుకు మేజిస్ట్రేట్ వద్ద హజరుపర్చి రిమాండ్ నిమిత్తం సబ్ జైల్‌కి తరలించామని తెలిపారు. నిందితుని పట్టుకున్న సిబ్బందిని కొవ్వూరు డిఎస్‌పి అభినందించారన్నారు.

క్రీడా పోటీలకు పుల్లేటికుర్రు విద్యార్థుల ఎంపిక

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థులు

అంబాజీపేట : బాపట్లలో జరిగే రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు పుల్లేటికుర్రు హైస్కూల్ క్రీడా కారులు ఎంపికైనట్లు హెచ్‌ఎం ఎఎల్.వరప్రసాద్, పీడీ అందే సూర్యనారాయణలు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 19న ఊబలంక లో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో వర్రే జశ్వంత్ నాగేశ్వర్, గంటి బాలశ్రీ సూర్యతేజ, గుత్తుల అభి రామ్, రాపాక మేరీలు, గొర్రెల పావని, దొమ్మేటి హాసిని ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. క్రీడాకారులను ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు సర్పంచ్ జల్లి బాలరాజ్, జెడ్‌పిటిసి సభ్యురాలు బూడిద వరలక్ష్మి, ఎంపిటిసి సభ్య లు వడలి కృష్ణమూర్తి, పబ్బినీడి రాంబాబు, కుసుమ వెంకటేష్, ఎస్‌ఎంసి ఛైర్మన్ మర్రి ఏడుకొండలు, కమిటీ సభ్యులు ఉపాధ్యాయులు అభినందించారు.

ఇకెవైసి నమోదు తప్పనిసరి

కపిలేశ్వరపురం : ప్రతి రైతు పంట నమోదు చేయించుకుని, అనంతరం ఇకెవైసి తప్పనిసరిగా చేయించుకోవాలని వ్యవసాయ అధికారి కెవిఎన్.రమేష్ కుమార్ అన్నారు. శనివారం తాతపూడి లో నిర్వహించిన డాక్టర్ వైఎస్ఆర్ పొలంబడి కార్య క్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమం 14 వారాలపాటు జరుగుతుందన్నారు. రైతు విత్తనం వేసినప్పటి నుంచి పంట కోత కోసే వరకు ఏ ఏ పద్ధతులు పాటించాలి, ఖర్చులు ఏ విధంగా తగ్గించుకోవాలి, తదితర అంశాలపై ఆయన రైతులకు వివరించారు. రైతు భరోసా సహాయకులు, రైతులు, పాల్గొన్నారు.

కార్యదర్శి సుబ్బారావు సేవలు ఆదర్శనీయం

ఆలమూరు : గ్రేడ్ వన్ గుమ్మిలేరు, మోదుకూరు గ్రామాల క్లస్టర్ కార్యదర్శి డి.సుబ్బారావు సేవలు ఆదర్శనీయమని ఎంపిడిఒ కె.జాన్ లింకన్, ఇఒపిఆర్‌డి సిఆర్‌సి రాజకుమార్ అన్నారు. ప్రభుత్వం సుబ్బారావు సేవలను గుర్తించి ప్రశంసాపురస్కారం అందజేసింది. ఈ సందర్భంగా శనివారం కార్యదర్శుల ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొని అభినందించి, సత్కరించారు. గ్రామంలో పంచాయతీ వారికి సహకరించి పన్నులు సకాలంలో చెల్లించిన ప్రజలందరికీ సుబ్బారావు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.కార్యక్రమంలో కార్యదర్శులు సంజీవరెడ్డి, శ్యామ్ సుందర్, సుబ్బారావు, మోక్షంజలి, రేణుక, సుప్రియ, రాజు, వీరమాత, వీర్రాజు, సత్యనారాయణ, వేణి, అయ్యన్న, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

పలివెల సర్పంచ్ భర్త అరెస్టుతో ఉద్రిక్తత

కొత్తపేట : పలివెల సర్పంచ్ భర్త సాదే శ్రీనివాసును పోలీసు అదుపులో తీసుకొనడంతో కొత్తపేటలో ఉద్రిక్తత నెలకొంది. వివరాలివి.. ఇటీవల రోడ్డు వివాదం కారణంగా గ్రామస్తులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని పలివెలలో సత్యానందం కాలనీ వాసులు నిరాహార దీక్షకు దిగారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని నిరసనకారులను చెదరగొట్టి, టెంట్ ను తొలగించారు. అనంతరం శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకున్నారు. దీంతో కొత్తపేట మండల టిడిపి నాయకులు ర్యాలీగా పోలీస్ స్టేషన్ వద్దకు తరలి వెళ్లారు. అన్యా యంగా అరెస్టు చేసిన శ్రీనివాస్‌ను విడిచిపెట్టాలని, అక్రమ కేసులు ఎత్తివేయాలని నినదించారు. దీంతో పోలీసులు శ్రీనివాస్‌ను విడిచిపెట్టారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని చెప్పడంతో ఆందోళన విరమించారు.

పోలవరం గట్టుపై స్థలాలు వద్దు

గండేపల్లి : పోలవరం గట్టుపై ఇళ్ల స్థలాలు వద్దంటూ పలువురు లబ్ధిదారులు అంటున్నారు. గండేపల్లి పాలోవరం కాలువ గట్టు సమీపంలో ఇళ్ల స్థలాల కోసం రూ.35 లక్షలతో చదును చేశారు. ఇటీవల గడపగడపకు కార్యక్రమంలో భాగంగా ఎంఎల్‌ఎ జ్యోతులు చంటిబాబు తిరుగుతున్న సమయంలో ఇళ్ల స్థలాలు రాలేదంటూ పలువురు ఎంఎల్‌ఎ దష్టికి తీసుకెళ్లారు. ఇదిలా ఉంటే చదును చేసిన ప్రాంతంలో మట్టిని స్థానిక నాయకులు అక్రమంగా తవ్వేస్తున్నారని మరికొంత ఆరోపిస్తున్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలని వారంటున్నారు. దీనిపై తహశీల్దార్ చిన్నారావు మాట్లాడుతూ సుమారు పది ఎకరాల స్థలాన్ని పోలవరం గట్టు సమీపంలో మట్టితో ఫిల్లింగ్ చేసి 400 మందికి పట్టాలు ఇచ్చామన్నారు. మట్టిని తరలిస్తున్న విషయం తమ దృష్టికి రాలేదన్నారు.

ఉమ్మడి జిల్లాలో ఉద్యమాలు ఉధృతం

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో పలు ఉద్యమాలు ఉధృతమవుతున్నాయి. రాజమహేంద్రవరంలో ఆంధ్రపేపరు మిల్లు యాజమాన్య వైఖరికి వ్యతిరేకంగా కార్మికులు చేపట్టిన పోరాటం, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రైల్వేలైన్ పోరాటాలు ఊపందుకున్నాయి. ఉమ్మడి జిల్లాల్లో రైతు సంఘాలు చేపట్టిన ట్రాక్టర్ ర్యాలీలు, ధర్నాలను పోలీసులకు అడ్డుకునేందుకు ప్రయత్నించినా ఆపలేకపోయారు. సమస్యలపై వామపక్షాలతో పాటు ఇతర ప్రజాసంఘాలు ఐక్యతకు ఇవి నిదర్శనంగా నిలుస్తున్నాయి.

రాజమహేంద్రవరంలో ఆంధ్ర పేపరు మిల్లు గేటు ఎదుట చేపట్టిన నిరసన దీక్షలు 18 రోజులకు చేరాయి. ఇప్పటికీ యాజమాన్యం అధికారులతో సైతం సమావేశం కాలేదు. మరో వైపు నిరసన దీక్షలో పాల్గొంటున్న వారికి అనుకూలంగా ఉంటున్నవారిపైనా కక్ష సాధింపులకు పాల్పడుతోంది. కార్మికులు గతంలో చేపట్టిన అనేక ఉద్యమాలు హక్కుల సాధనకు, సమస్యల పరిష్కారానికి దోహద పడ్డాయి. అదే స్ఫూర్తితో కార్మికులు యాజమాన్య బెదిరింపులకు సైతం తలొగ్గకుండా ఆందోళనలను కొనసాగిస్తున్నారు. ఉద్యోగ, కార్మిక సంఘాల నుంచి క్రమక్రమంగా మద్దతు లభిస్తోంది. ఇటీవల సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి.నాగేశ్వరరావు దీక్షా శిబిరాన్ని సందర్శించి కార్మికులకు తమ సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని భరోసా కల్పించటంతో పాటు యాజమాన్యం తన వైఖరి మార్చుకోకుంటే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపటతామని స్పష్టం చేశారు. అంగన్‌వాడీ హెల్పర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఇతర సంఘాలు సైతం మద్దతు తెలపటంతో పాటు రాబోయే రోజుల్లో నిరసన దీక్షలలో మద్దతుగా పాల్గొంటామని ఆ యూనియన్ జిల్లా కార్యదర్శి బేబి రాణి తెలిపారు. వరుస పరిణామాలు కార్మికులలో మరింత ఉత్సాహాన్ని నింపాయి. కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న యాజమాన్యానికి, అనుకూలంగా వ్యవహరిస్తున్న అక్రమార్కులకు రాబోయే రోజుల్లో బుద్ధి చెప్పేందుకు కార్మికులు సిద్ధమవుతున్నారు.

అమలాపురంలో రైల్వే లైన్ ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో దశలవారీ ఉద్యమానికి అక్కడ ప్రజలు, అఖిపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు నడుం బిగించాయి. కోనసీమకు రైల్వే లైన్ లేకపోవటంతో ప్రజల ప్రయాణ అవసరాలకు ఇబ్బందులు పడటంతో పాటు వ్యవసాయ ఉత్పత్తులు సైతం బహిరంగ మార్కెట్‌కు సకాలంలో చేరలేకపోతున్నాయి. దశాబ్దాల కాలంగా ఈ డిమాండ్ ఉన్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధుల విడుదలపై శ్రద్ధ లేకపోవటంతో నత్తనడకన సాగుతున్నాయి. జిల్లాల పునర్విభజన అనంతరం అమలాపురం కేంద్రంగా కోనసీమలో పరిపాలన జరుగుతున్న విషయం విధితమే. ఇప్పటికైనా త్వరిత గతిన రైల్వే లైన్ పూర్తి చేసి కోనసీమ ప్రజల ఆకాంక్షలకు తగ్గట్లుగా ప్రభుత్వం వ్యవహరించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. లేని పక్షంలో దశల వారీ ఉద్యమం చేపడతామని గత వారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు తేల్చిచెప్పారు. కోనసీమ జిల్లాకు డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాగా పేరు పెట్టాలని ప్రజలు పోరాడి సాధించుకున్నారు. అదే స్ఫూర్తితో ఆ ప్రాంత అభివృద్ధిపైనా పోరాటాలకు కార్యచరణకు సిద్ధమవుతున్నారు.

భూముల సర్వే సంకటం

భూ వివాదాలకు పరిష్కార మార్గం చూపుతామంటూ చేపట్టిన భూముల సర్వే కార్యక్రమం కొత్త వివాదాలను తెచ్చిపెడుతోంది. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం, క్షేత్రస్థాయి సిబ్బందికి అవగాహన లేకపోవటంతో ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. పట్టాదారు పుస్తకాల లెక్కల్లో ఉన్న భూములకు ప్రభుత్వం రీ సర్వే అనంతరం వెల్లడించిన వివరాలకు తేడాలుంటున్నాయి. కొంత మంది రైతులు 6 నుంచి 12 సెంట్లు వరకూ వ్యత్యాసాలు ఉన్నవారున్నారు. దీంతో ఎక్కడికక్కడే వ్యతిరేక వ్యక్తమవటంతో రాష్ట్ర స్థాయి అధికారులు రంగంలోకి దిగారు. వీడియో కాన్ఫరెన్స్‌లను నిర్వహించి కలెక్టర్ల స్థాయిలో అవగాహన కల్పించారు. రైతుల నుంచి వస్తున్న విజ్ఞప్తులను పరిశీలించాలని సూచించారు. మొత్తంగా ఈ సర్వే ప్రజా ప్రయోజనాల కోసమా.. లేక అధికార పార్టీ రాజకీయ లబ్ధి కోసమా అనే సందేహం అత్యధిక మందిలో వ్యక్తమవుతోంది. ఏదేమైనా ఈ భూ సర్వేతో ప్రజలకు ప్రయోజనం కల్పించి రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ట పెరుగుతోందా లేక కొత్త చిక్కులను తెచ్చి పెడుతుందని మరింత దిగజారుతోందా వేచి చూడాల్సి ఉంది.

అవార్డు గ్రహీతలకు ఘన సత్కారం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

చిత్తశుద్ధితో పనిచేసే ఉద్యోగులకు అవార్డులు వాటంత అవే వస్తాయని ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, ఎంపిడిఒ డి.శ్రీలలిత అన్నారు. ఇటీవల ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్న తహశీల్దారు లక్ష్మీనరస కుమారి, ఇపిపిఆర్‌డి కె.హిమామహేశ్వరిని శనివారం ఘనంగా సత్కరించారు. ఎఒ వి.వీరసాయిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

రాజ్యాధికార పార్టీ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

జిల్లా రాజ్యాధికార పార్టీ కార్యాలయాన్ని శనివారం పనసపాడు గ్రామంలో బిసి ఐక్య సంఘర్షణ సమితి జాతీయ అధ్యక్షులు విజిఆర్ నారగోని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాయుడు మోజెష్‌బాబు, పి.మహేష్, పిట్టా వరప్రసాద్, సిహెచ్.బాలకృష్ణ, కుడుపూడి మహేష్, సలీం బాషా, అయ్యన్న గౌడ్, నారాయణ, మారెళ్ల సత్తిబాబు, కుమ్మరి చిన్న, అనసూరి భగవాన్, రాయుడు అనిల్ కుమార్, కాళ్ల శ్రీను పాల్గొన్నారు.

జెఇఇ మెయిన్స్‌కు 77 మంది హాజరు

ప్రజాశక్తి-గండేపల్లి

ఆదిత్య విద్యా ప్రాంగణంలో శనివారం నిర్వహించిన జెఇఇ మెయిన్స్ పరీక్షలకు 77 మంది హాజరయ్యారు. ప్రిసీడింగ్ ఆఫీసర్‌గా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి, టెస్ట్ సెంటర్ అడ్మిన్‌గా ఎం.రాజబాబు వ్యవహరించారు. ఈ రోజు పరీక్షకు సాయంత్రం 85 మందికి గాను 77 మంది హాజరైనట్లు సెంటర్ అడ్మిన్ రాజబాబు తెలిపారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటిలు), నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటిలు), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటిలు) దేశవ్యాప్తంగా నిర్వహించే పరీక్షలు మంగళవారం ప్రారంభమైన విషయం విదితమే.

మాదక ద్రవ్యాలను నివారించాలి

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడ జిల్లాలో మాదక ద్రవ్యాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, వీటి దుష్పరిణామాలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ అధ్యక్షతన మాదక ద్రవ్యాల నివారణ, చిన్నారులు వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన చర్యలు, కార్యాచరణపై నిర్వహించిన వర్చువల్ సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. మాదక ద్రవ్యాలు వాడే వ్యక్తితో పాటు వారి కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తాయని వాటి నివారణతో పాటు వినియోగం జరక్కుండా చూసేందుకు గట్టి నిఘా ఏర్పాటు చేయాలన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో మాదక ద్రవ్యాల దుష్పరిణామాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఎవరివద్దనైనా డ్రగ్స్ ఉన్నట్లు తేలితే వారికి కౌన్సెలింగ్ ఇవ్వాలన్నారు. ఆ డ్రగ్స్ ఎక్కడి నుంచి వస్తున్నాయో తెలుసుకొని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దుష్పరిణామాలు, కౌన్సెలింగ్, చట్టపర శిక్షలు తదితరాలకు సంబంధించిన సమాచారాన్ని గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రదర్శించాలని, ఫోన్ నంబర్లను అందుబాటులో ఉంచాలని సూచించారు.

సమస్యల రహిత నగరమే లక్ష్యం

ప్రజాశక్తి-కాకినాడ

సమస్యల రహిత నగరంగా కాకినాడను తీర్చిదిద్దడమే లక్ష్యమని సిటీ ఎంఎల్‌ఎ ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. 12వ డివిజన్‌లో రూ.1.40 కోట్ల వ్యయంతో ప్రతిపాదించిన రహదారులు, డ్రైనేజీల నిర్మాణానికి ఎంఎల్‌ఎ ద్వారంపూడి శనివారం శంకుస్థాపన చేశారు. కుడా ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి కుమార్, వైసిపి నగర అధ్యక్షురాలు, మాజీ మేయర్ సుంకర శివప్రసన్నసాగర్, నగరపాలక సంస్థ కమిషనర్ కె.రమేష్ పలువురు అధికారులు నాయకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ పసుపులేటి వెంకటలక్ష్మి, స్థానిక నాయకులు మట్టపర్తి రఘురామ్, మెర్ల వరలక్ష్మి, పరశురాం, దిబ్బాడ పెదబాబు, దుర్గాప్రసాద్, సింగ్ పాల్గొన్నారు.

రోడ్డు పనులకు శంకుస్థాపన

సామర్లకోట : స్థానిక నారా అమ్మన్నమ్మ అపార్ట్మెంట్ రోడ్డును శనివారం మున్సిపల్ ఛైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ, వైస్ ఛైర్మన్ ఊబా జోన్ మోజెస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామర్లకోట మున్సిపాలిటీ పరిధిలోని ఏళ్ల నుండి పెండింగ్‌లో ఉన్న ఈ రోడ్డును అపార్ట్మెంట్ వద్ద నుంచి అయోధ్య రామపురం వరకు , స్థానిక గాంధీ నగర్ నుండి సాయి నగర్ వరకూ రూ.కోటీ 50 లక్షలతో ప్రారంభించినట్టు చెప్పారు. మున్సిపాలిటీ పరిధిలోని ఛిద్రమైన రోడ్ల కోసం మరమ్మతుల నిమిత్తం రూ.ఆరు లక్షలను మంజూరు చేసినట్టు చెప్పారు. గుంతలు పడిన రోడ్లకు కూడా మరమ్మతులు పూర్తి చేస్తామన్నారు. మున్సిపాలిటీలోని ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న ఫిల్టర్ బెడ్ సమస్యను కూడా పరిష్కరించినట్టు చెప్పారు.

మాదకద్రవ్యాల నివారణపై సమీక్ష

ప్రజాశక్తి-అమలాపురం

పాఠశాలలు కళాశాలకు చెందిన విద్యార్థులు డ్రగ్స్ వాడకానికి బానిసలు కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా సంబంధిత సంయుక్త కమిటీ సభ్యులకు సూచించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ నందు మాదకద్రవ్యాల దుర్వినియోగ నివారణ సంయుక్త కమిటీ సభ్యులతో మాదక ద్రవ్యాల నివారణ చేపట్టాల్సిన కార్యాచరణ పై సమీక్షించారు. ఆయన మాట్లా డుతూ డ్రగ్స్ రవాణా జాయింట్ యాక్షన్ ప్లాన్ క్రింద వివిధ అధికారులు, సంస్థలు, ఏజెన్సీలు డ్రగ్స్, డ్రగ్స్ దిశలలో మార్పులను క్రమబద్ధీకరించడానికి వ్యూహాలను రూపొందించాలన్నారు. పాఠశాల నిబంధనల ప్రకారం మద్యం దుకాణాలను పాఠశాలకు దూరంగా నిర్వహించా లన్నారు.కార్యక్రమంలో అదనపు ఎస్‌పి కె.లతా మాధురి, జిల్లా ఎక్సైజ్ అధికారి కె.నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ఛైల్డ్ వెల్ఫేర్ అధికారి సిహెచ్. వెంకట్రావు, జిల్లా డ్రగ్స్ కంట్రోల్ అధికారి భూపేష్ ఐసిడిఎస్ పీడీ జివి.సత్యవాణి, డిసిహెచ్‌ఎస్ పద్మశ్రీ రాణి, డిఎస్‌పి మాధవరెడ్డి, డిఇఒ ఎన్‌వి.రవి సాగర్, సోషల్ వెల్ఫేర్ డిడి పి.జ్యోతిలక్ష్మి దేవి, ఎన్‌జిఒలకు చెందిన ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

ఇన్నోవా క్రిస్టా బుకింగ్స్ ప్రారంభం

ప్రజాశక్తి-అమలాపురం

టయోటా కిర్లోస్కర్ మోటర్ (టికెఎం) నూతన ఇన్నోవా క్రిస్టా కోసం బుకింగ్స్‌ను శనివారం ప్రారంభించిందనిటయోటా కిర్లోస్కర్ మోటర్ సేల్స్ అండ్ స్ట్రాటజిక్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ అతుల్ సూద్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఇన్నోవా క్రిస్టా సౌకర్యం, భద్రత, విశ్వసనీయత, విలాసం, శక్తి పరంగా ఇది ప్రశంసలను పొందిందన్నారు. ఈ నూతన ఇన్నోవా క్రిస్టా ఇప్పుడు వద్ధి చేయబడిన ఫ్రంట్ ఫాసియాతో వస్తుందన్నారు.

ఘనంగా బల్లల పండుగ

ప్రజాశక్తి-రావులపాలెం

రజకులు బల్లల పండుగను శనివారం ఘనంగా నిర్వహించారు. రావులపాలెం గ్రామంలో శ్రీ భక్తాంజనేయ రజక సంఘం ఆధ్వర్యంలో తమ కులదైవమైన విఘ్నేశ్వరుడు, సాంబశివుని విగ్రహాలను వారం రోజులుగా ప్రత్యేక పూజలు నిర్వహించి శనివారం సాయంత్రం కాలువలో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా రజక సంఘం అధ్యక్షుడు పెరవలి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ చాకిరేవు బల్లలకు ప్రత్యేక పూజలు నిర్వహించడం పూర్వకాలంగా వస్తోందన్నారు.

అంతర్వేది ఉత్సవాలకు ప్రత్యేక బస్సులు

ప్రజాశక్తి-అమలాపురం

అంతర్వేది లక్ష్మీ నరసింహ స్వామి ఉత్సవాల సందర్భంగా ఈ నెల 31 నుంచి ఫిబ్రవరి 1 రాత్రి రథోత్సవం పూర్తయ్యే వరకు అమలాపురం-మలికిపురం, అప్పనపల్లి-మలికిపురం, పల్లం-మలికిపురం రూట్లల్లో ప్రయాణికులు కొరకు 40 ప్రత్యేక బస్సులు నడుపుతామని అమలాపురం డిపో మేనేజర్ సి హెచ్ ఎస్ ఎన్ మూర్తి శనివారం తెలియజేశారు. ప్రయాణికులు ఈ బస్సులను వినియోగించుకోవాలని ఆయన కోరారు.

జగనన్న భుహక్కు పత్రాల పంపిణీ

ఆలమూరు : బడుగువానిలంకలో భూ హక్కుదారులకు జగనన్న పత్రాలు సర్పంచ్ దూలం వెంకటలక్ష్మి, వైసిపి నేత దూలం సత్తిబాబు దంపతులు శనివారం పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ రైతులందరూ తమ పట్టాదారు పాస్ పుస్తకాలను విఆర్ఒల ద్వారా నూతన జగనన్న పత్రాలు పొందాలని సూచించారు.

మందపల్లి ఆదాయం రూ.1,19,360

కొత్తపేట : మందపల్లి మందేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రాంతకాల పూజలు, తైలాభిషేకములు, ఆన్లైన్ టికెట్ల ద్వారా రూ.1,19,360 ఆదాయం వచ్చినట్లు ఆలయ సహాయక కమిషనర్, కార్య నిర్వాహణ అధికారి సింగం రాధ తెలిపారు. ప్రతి శనివారం జరుగు అన్నదాన నిమిత్తం రూ.20వేలు విరాళం వచ్చాయన్నారు.

పెద్దాపురం మండల పరిషత్ బడ్జెట్ ఆమోదం

పెద్దాపురం : పెద్దాపురం మండల పరిషత్ 2022-23 సవరణ బడ్జెట్, 2023-24 అంచనా బడ్జెట్‌ను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. శనివారం ఎంపిపి పెంకే సత్యవతి అధ్యక్షతన జరిగిన మండల పరిషత్ సమావేశంలో రూ.40,41,81,000 ఆదాయం, రూ.40,41,01,000 వ్యయంతో ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం జరిగిన సాధారణ సమావేశంలో జెడ్‌పిటిసి గవరసాన సూరిబాబు మాట్లాడారు. అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో ప్రజా సమస్యల పరిష్కారానికి, గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో మండలంల ఆయా శాఖలు నిర్వహిస్తున్న కార్యక్రమాలను గ్రామాల వారీగా వివరించారు. కాండ్రకోట ఎంపిటిసి జాగు వీరభద్రరావు మాట్లాడుతూ పెద్దాపురం- కాండ్రకోట రహదారిలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ఈ సమావేశంలో ఎంపిడిఒ కరక హిమ మహేశ్వరి, తహశీల్దారు వజ్రపు జితేంద్ర, ఎఎంసి ఛైర్మన్ వల్లూరి జ్యోతి, పశు వైద్యాధికారి డాక్టర్ రాకేష్, ఎపిఒ బి.స్వామి, ఎఒ సంజయ్ కుమార్ పాల్గొన్నారు.

క్రికెట్ విజేతలకు బహుమతుల ప్రదానం

అన్నవరం : అరబిందో ఫార్మా ఆధ్వర్యంలో తొండంగి మండలం తలపంటిపేటలో ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. గణతంత్ర వేడుకల సందర్భంగా యువతలో క్రీడా స్ఫూర్తిని నింపేందుకు అరబిందో ఫార్మా ఈనెల ఏడు నుండి 27 వరకు నిర్వహించిన ఈ క్రికెట్ పోటీల్లో కాకినాడ జిల్లాతో పాటు ఆరు నియోజకవర్గాలోని 850 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో చేబ్రోలు, ఎల్లయ్య పేట జట్లు సెమీ ఫైనల్‌కు చేరుకున్నాయి. శుక్రవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో చేబ్రోలు జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా విజేతలకు స్థానిక ప్రజాప్రతినిధులు ప్రథమ బహుమతి రూ.30 వేలు, ప్రశంసా పత్రం, ద్వితీయ తతీయ బహుమతి రూ.15 వేలు నగదు, ప్రశంసా పత్రం అందించారు.

5వేల మందికి అన్నదానం

రౌతులపూడి : బలరామపురంలో పాదాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట సప్తహ మహోత్సవం కార్యక్రమంలో వారం రోజులపాటు వివిధ గ్రామాల కళాకారులతో భజన కార్యక్రమాలు చేపట్టారు. శనివారం గ్రామస్తులు, పెద్దలు సహకారంతో 5వేల మందికి అన్నదానం చేశామని నిర్వాహకులు తెలిపారు.

పురపాలక సంఘ కార్యాలయం-కొవ్వూరు

ఆర్.ఓ.సి.నెం. 70(1)/2023/ఇ1 తేది.28-01-2023

ఇ-ప్రొక్యూరుమెంట్ టెండరు నోటీసు

కొవ్వూరు పురపాలక సంఘ పరిధిలో 15వ ఆర్థిక సంఘము, YSR అర్బన్ క్లీనిక్, SFC మరియు పురపాలక సంఘ సాధారణ నిధులతో మొత్తము రూ.242.78 లక్షల అంచనాల విలువ గల (8) పనులను చేయుటకు టెండరును ఇ-ప్రొక్యూరుమెంట్ ప్లాట్ ఫామ్ ద్వారా ప్రకటించబడినది. వివరములకు http://tender.e-procurement.gov.in దర్శించండి.

1) బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ మొదలు : తేది.28-01-2023న సాయంత్రం గం॥7:30 నుండి
2) బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ముగింపు : తేది.14-02-2023న సాయంత్రం గం॥4:00 వరకు
3) టెండర్లు దాఖలు చేయుటకు ముగింపు : తేది.14-02-2023న సాయంత్రం గం॥4:30 వరకు
4) టెండర్లు తెరచుట : తేది.14-02-2023న సాయంత్రం గం॥6:00 నుండి

సం/- బి.శ్రీకాంత్
కమీషనర్, కొవ్వూరు పురపాలక సంఘము

NAME CHANGE

I, **BANDARU N.V.V.S.S. LAKSHMI,** W/o. Gokavarapu N.S.V.Prasad, Resident of 9-2-11/2, Vetsavari Agraharam, Amalapuram-533201, have Changed My Name to **GOKAVARAPU SATYA LAKSHMI** Vide affidavit dated 27-01-2023 before Notary Moka Satyanarayana, Amalapuram.

SALE NOTICE

మహారాజశ్రీ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
O.S. No. 246/2015
in E.P. No. 63/2019

Between:
గింజాల రాజు ...పిటీషనరు / వాది
మరియు
పసుపులేటి అనిల్ @ అప్పారావు ...రెస్పాండెంట్ / ప్రతివాది

To,
పసుపులేటి అనిల్ @ అప్పారావు
S/o. ఆదినారాయణ, వయస్సు 37 సం॥లు వ్యాపారం, డో.నెం. 5-15, బి.సి. కాలనీ గంగాలమ్మగుడి వద్ద, వలసపాకల, కాకినాడ.

పై నెంబరు పిటీషనులో శ్రీ కోర్టువారి ఉత్తర్వులమేరకు మీకు నోటీసు ఈ ప్రకటన పూర్వకంగా తెలియచేయడమైనది. మీరు **ది. 21-02-2023 తేదీ ఉదయం గం. 10-30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

|| By Court Order ||

VASUDHA SRINIVASU B.Sc., B.L.
ADVOCATE
Flat - 4, Bharani Apartments,
Kamaladevi Street, Gandhi Nagar,
Kakinada. KAKINADA.
Dt: 28-1-2023 Cell : 98486 54030

ప్రకటన

ది.28-01-2023వ సం॥రం తేదీన తెలంగాణా రాష్ట్రం, హైదరాబాద్ పట్టణం, మోతీనగర్ క్రాస్ రోడ్‌లో కళ్యాణ నగర్ వెంచర్ 3లో గల దివ్య ఎంక్లేవ్ అపార్ట్‌మెంటు, ప్లాట్ నెం. 103రు కాపురస్తులైన **వల్లూరి సోమరాజు గారి కుమారుడు వల్లూరి వెంకటేశ్వరరావు** గారు మా క్లయింటు మాకిచ్చిన సంజాయిషీ పై యావన్మందికీ తెలియజేయునది ఏమనగా..,

మా క్లయింటు ది.10-11-2022 సం॥రం తేదీన రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ నందు టి.డి.ఆర్.ల దరఖాస్తులిచ్చుటకు మోరంపూడి జంక్షన్‌లో గల షాపు నందు తన తాలూక క్రియ ఒరిజినల్ దస్తావేజు ది.23-12-2002 తేదీ గల్గి డా॥నెం. 6522/2002రు గలది జిరాక్సు కాపీలు తీయించుకొని వచ్చుచుండగా ఒరిజినల దస్తావేజు పడిపోయినది. సదరు పై దస్తావేజు ఎవరికైనా దొరికిన ఎడల క్రింది అడ్రసునందు అందజేయగలరు. తగిన పారితోషకము ఇవ్వబడును. పై ఒరిజినల్ దస్తావేజులు దొరికిన వారు లేదా ఇతరులు ఎవరైనా వాటితో ఎటువంటి క్రయ విక్రయాలు లావాదేవీలు జరుపరాదు. అట్లు జరిపిన చెల్లవు మరియు నా క్లయింటు తీసుకొనబోవు సివిల్, క్రిమినల్‌చర్యలకు బాధ్యులగుదురు.
ది.28-01-2023.

జి.ఎస్.ఎస్.మురళీమోహన్
అడ్వకేట్, వంకాయలవారి వీధి, రాజమహేంద్రవరం.
సెల్: 93979 09167

చిరుధాన్యాల సాగుపై శిక్షణ

ప్రజాశక్తి - పెద్దాపురం

2023 అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా గుర్తించినందున వ్యవసాయ అధికారులు, వ్యవసాయ సిబ్బంది జిల్లాలో చిరుధాన్యాల పంట ఉత్పత్తులు గణనీయంగా పెంచేందుకు రైతులను ప్రోత్సహించాలని వ్యవసాయ పరిశోధనా కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ పి మునిరత్నం అన్నారు. శనివారం స్థానిక వ్యవసాయ పరిశోధన కేంద్రంలో నిర్వహించిన 'శిక్షణ - సందర్శన' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సిహెచ్‌వి.నరసింహారావు, ఎస్.మాధవరావు, శాస్త్రవేత్తలు డాక్టర్ ఎఎస్ఆర్.శర్మ, డాక్టర్ బాలాజీ నాయక్, డాక్టర్ ఐ.సుధీర్ కుమార్, డాక్టర్ వి.సుజాత పాల్గొన్నారు.

విపత్తుల నిర్వహణ కిట్ల అందజేత

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట విస్తరణ శిక్షణ కేంద్రంలో శిక్షణ పూర్తి చేసుకున్న ఆరికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా శనివారం విపత్తు నిర్వహణ కిట్లు అందజేశారు. స్థానిక విస్తరణ శిక్షణ కేంద్రంలో ఇటిసి ప్రిన్సిపల్, జెడ్‌పి డిప్యూటీ సిఇఒ జె.వేణుగోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కిరణ్మయి, విపత్తుల నిర్వహణ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజలకు సహాయ సహకారాలు అందించేందుకు గాను శిక్షణ పొందిన వాలంటీర్లకు 15 రకాల వస్తువులతో కూడిన కిట్టులను అందిస్తున్నట్లు చెప్పారు. ప్రకతి విపత్తుల శాఖ నుంచి ఈ కిట్టులు రాగా జిల్లా కలెక్టర్ సూచనల మేరకు ప్రస్తుతం పదిమంది వాలంటీర్లకు వాటిని అందిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కేంద్ర ఫ్యాకల్టీ సభ్యులు పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

గోపవరం, చల్లపల్లి, వాసాల తిప్ప, ఎస్.యానాం జెడ్‌పి ఉన్నత పాఠశాలల్లో శనివారం జరిగిన కార్యక్రమాలలో పభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న విద్యా భారతి స్టడీ మెటీరియల్‌ను పదో తరగతి విద్యార్థులకు జెడ్‌పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్ కుంచే బుల్లియ్య, వైసిపి నాయకులు పొగాకు శ్రీను, అయితాబత్తుల సూరిబాబు, ముత్తాబత్తుల రాజేష్, పాఠశాలల హెచ్‌ఎం లు పాల్గొన్నారు.

దస్తావేజులు పడిపోయినవి

కొత్తపేట శివారు గోగివారి పేట గ్రామానికి చెందిన **బీర వీరన్న, తండ్రి: చిట్టియ్య** గారికి సంబంధించిన సర్వేనెంబర్ 207-10లో 10 సెంట్లు భూమి దస్తావేజులు గోగివారిపేట నుండి కొత్తపేట జిరాక్స్ నిమిత్తం తీసుకుని వెళు తుండగా మార్గ మధ్య పడిపోయినవి. దొరికిన వారు ఈ అడ్రస్ అందజేయగలరు.

బీర వీరన్న, తండ్రి: చిట్టియ్య,
గోగివారిపేట కొత్తపేట మండలం.
సెల్: 96663 63152

దస్తావేజులు పోయినవి

కాపవరపు క్రిష్ణార్జున, తండ్రి: వెంకట రత్నం పేరున సీతానగరం మండలం, నాగంపల్లిలో ఉన్న పొలానికి సంబంధించి సర్వే నెంబర్: 193/2లో 0.53 సెంట్లకు సంబంధించిన దస్తావేజులు సీతానగరం నుండి నాగరత్నం కాలనీకి వెళుతుండగా మార్గమధ్యంలో పడిపోయినవి. దొరికిన వారు క్రింది చిరునామాలో సంప్రదించాలని కోరుతున్నారు.

కాపవరపు క్రిష్ణార్జున
డోర్ నెంబర్: 5-94, నాగరత్నం కాలనీ,
రామాలయం వద్ద, సీతానగరం మండలం,
తూర్పు గోదావరి జిల్లా.
పిన్ కోడ్: 533287.

దస్తావేజు పోయినది

కాకినాడ జిల్లా, కాకినాడ అర్బన్ మండలం, కాకినాడ సీటీ కాపురస్తులు రొక్కం (లేటు) అప్పలస్వామి గారి కుమారుడు **రొక్కం బాలకృష్ణ మోహనరావు** నాయొక్క ఆస్థికి సంబంధించిన అనగా వలసపాకల గ్రామం తాలూకు సర్వే నెం. 151/3రు తాలూక ప్లాటు నెం. 6లో 277-08 చ॥గ॥ స్థలం గల దస్తావేజు ది.29-07-2015 వ తేదీన సర్పవరం సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిష్ట్రీ కాబడిన **దస్తావేజు నెం. 3248/2015ను** దానికి సంబంధించి ఇతర పత్రాలను ది.13-01-2023వ తేదీన మా ఇంటి నుండి పెదపూడి మండలం, అచ్చుతాపురత్రయం గ్రామంలో గల యూనియన్ బ్యాంకుకు లోను నిమిత్తం తీసుకొని వెళ్ళు చుండగా పడిపోయినది. కావున ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది అడ్రసుకు తెలియజేయగలరు. తెచ్చి ఇచ్చిన వారికి తగిన బహుమతి ఇవ్వబడును.

రొక్కం బాలకృష్ణ మోహనరావు
తండ్రి: లేటు అప్పలస్వామి, డో.నెం. 2-12-3,
వెంకట్‌నగర్, కాకినాడ సిటీ, కాకినాడ అర్బన్ మండలం,
కాకినాడ జిల్లా. సెల్: 78424 77999

మహారాజశ్రీ 2వ అదనపు జిల్లా జడ్జి
అమలాపురం వారి కోర్టులో
ఇ.పి.నెం. 4/2022
ఓ.ఎస్.నెం. 4/2012

బిట్వీన్:
రంకిరెడ్డి రామచంద్రరావు
...పిటీషనరు /డి. హెచ్. ఆర్
మరియు
కుసుమ కృష్ణమూర్తి
...రెస్పాండెంటు /జె.డి.ఆర్

టు: కుసుమ కృష్ణ మూర్తి, తండ్రి: వెంకన్న, ఇంటి నెం. 2-68, విలస గ్రామం, అయినవిల్లి మండలం, డా॥బి.ఆర్.అంబేద్కర కోనసీమ జిల్లా.

దావా డిక్రీ బాకీ వసూలు నిమిత్తం జె.డి.ఆర్. తాలూకు పిటీషను షెడ్యూలు ఆస్థి వేలం వేయించి వసూలు ఇప్పించవలసినదిగా పిటీషనరు పిటీషను దాఖలు చేయగా కోర్టు వారు ఆర్డరు 21 రూలు 22 సి.పి.సి.నోటీసు ఆర్డరు ఇచ్చియున్నారు. సదరు పిటీషను **ది.03-02-2023 సం॥రం తేదీన జె.డి.ఆర్. ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని పైన తెలిపిన వారి కోర్టులో హాజరు అయ్యి ఆక్షేపణలు ఉన్న ఎడల తెలియపరచుకొనవలెను.**

నల్లా ప్రభాకర్,
శ్రీమతి నల్లా లక్ష్మిగురుకుమారి,
అమలాపురం, **నల్లా సురేష్ కుమార్,**
27-01-23. న్యాయవాదులు, అమలాపురం.